## 47

# కోత కాలము!

## (14:14-20)

తమ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో తెలిసికొనడానికి గాను ప్రతి సంవత్సరం జనులు కోట్లకొలది రూపాయలను ఖర్చుచేస్తున్నారు. తమ జాతకాలను చూపించు కొంటారు, "పస్తీలు" అడుగుతారు, సోదె చెప్పించుకుంటారు; "మంత్రగాళ్లను" సంప్రదిస్తారు. ఎన్ని విధాలుగా ప్రయత్నించినా ఈ మూలాలు అన్నిటివలన కొన్ని ఊహలతో వస్తారు. వాటిలో కొన్ని తెలివిగల ఊహలై ఉంటాయి, వాటిలో ఎక్కువ ఆధారపడనొల్లని ఊహలే అయ్యుంటాయి. భవిష్యత్తు కేవలం దేవుని వశంలోనే ఉంటుంది – ఆ భవిష్యత్తు యొక్క క్షణిక దర్శనం అనుగ్రహించే ఏకైక గ్రంథం బైబిలు మాత్రమే.

భవిష్యత్తుకు సంబంధించి, బైబిలు మనకు తెలిపే అతి ప్రాముఖ్యమైన విషయమేమంటే మానవ జాతి అత్యున్నతమైన గడియకు పరుగెత్తుతుందని: క్రీస్తు ఎప్పుడు తిరిగి వస్తారో, అప్పుడు ప్రతివాడు తీర్పు తీర్చబడడానికి దేవుని సింహాసనం యెదుట నిలబడే సమయం అది.

> "తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగుచేయబడుదురు; గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును" (మత్తయి 25:31-33).

కోత అనే రూప చిత్రంతో ప్రకటన 14:14-20 క్రిటికల్ కోత కాలాన్ని గూర్చి మాట్లాడుతుంది.[1] ప్రభువు తన బోధలో కూడ యిదే రూప చిత్రాన్ని వినియోగించారు.[2] గోధుమలు గురుగులు అనే ఆయన ఉపమానాన్ని గూర్చి వివరించమని తన శిష్యులు అడిగినప్పుడు ప్రభువు యిలా చెప్పారు,

> ... కోత యుగసమాప్తి; కోతకోయువారు దేవదూతలు. గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చివేయబడునో ఆలాగే యుగసమాప్తియందు జరుగును. మనుష్యకుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయును ఉండును. అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు ... (మత్తయి 13:39-43).

మరియొక సందర్భంలో, ఎదుగుతున్న విత్తనాల ఉపమానంలో ప్రభువైన యేసు యిలా ముగింపు చేశారు: “పంట పండినప్పుడు కోతకాలము వచ్చినదని [సేద్యగాడు] వెంటనే కొడవలి పెట్టి కోయునని చెప్పెను” (మార్కు 4:29).[3]

వ్యవసాయమే ప్రధాన వృత్తియైయున్నప్పుడు కోత కాలము అనేది ప్రత్యేకంగా అర్థ సహితమైన ఉదాహరణయైయుంది. దీర్ఘంగా ఎదిగిన సీజన్ ముగిసి ఆ విధానం యొక్క ఉన్నత దశ గనుక అసాధారణంగా సమయోచితమైన సమయమైయుంటుంది.[4] నేను బాలుడుగా ఉన్నప్పుడు, అనేక రకాలైన పంటలు కోయడంలో సహాయపడ్డాను. ఒక వేసవిలో గోధుమ కోతలో నేను పని చేశాను. కోత కష్టమైన పని, మురికి పని – కాని అది ఉత్సాహంతో కూడిన పని కూడ, ఎందుకంటే నెలల ప్రయాసకు ప్రాప్తించునది.

14:14–20ని నీవు తొలిగా చదివినప్పుడు,

> … రెండు పంట కోతలున్నట్టు కన్పిస్తుంది: 14:14–16, 17–20. ఇవి ఎలాగైనా, ఒక సంభవానికి రెండు వైపులు, రెండు వేరుచేయలేని భాగాలతో ఒకే సమయంలో జరుగునట్టు చేయు దర్శనమైయుంది. ఒకే పంట కోతకు రెండు ఫలితాలు: ఒకటి నూతన యెరూషలేము పౌరులకు (14:14–16); మరియు కూలిపోయిన బబులోను పౌరులకు (17–20 వచనాలు).[5]

14:14–20లోని దర్శనం యొక్క రెండు భాగాలను “ఒకే చర్చనీయాంశము మీద మార్పులు” అని G. B. Caird పిలిచాడు.[6]

ఈ లేఖన భాగము మానవ జాతికి తీర్పు జరుగు కడపటి దినాన్ని చిత్రిస్తుందా లేక రోమా సామ్రాజ్య నాశనం ప్రాథమిక దృశ్యంలో ఉన్నదా అనేది కొంత ప్రశ్నగా ఉంది. చివరి తీర్పు యొక్క తేటైన చిత్రంగా నమ్మడానికి దీని భాష నన్ను నడిపిస్తుంది. అయితే ఏ లెక్క ప్రకారమైనా, యిది చివరి దినము యొక్క మాదిరియై ఉంది. “క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు, గోధుమలవలె క్షేమానికి కొనిపోబడతానా, లేక దేవుని ఉగ్రతయను మద్యపు తొట్టివలె కాళ్లతో త్రొక్కబడతానా?” అని యిది మనలో ప్రతి ఒక్కని ప్రశ్నించుకునేలా చేయాలి.

ప్రభువుకు నమ్మకమైనవారి దృష్టిలో పంట కోతను మొదటిగా చూద్దాం. తన్ను వెంబడించటానికి నిరాకరించినవారి దృష్టిలో పంట కోతను తరువాత చూద్దాం.

## పంట కోత - మరియు సంతోషము (14:14-16)


> మరియు నేను చూడగా, ఇదిగో తెల్లని మేఘము కనపడెను. మనుష్యకుమారుని పోలిన[7] యొకడు ఆ మేఘముమీద ఆసీనుడైయుండెను. ఆయన శిరస్సుమీద సువర్ణ కిరీటమును, చేతిలో వాడిగల కొడవలియు ఉండెను (14 వ.). (పేజీ 94 చూడు.)

గ్రంథంలోని తొలి దర్శనములో (1:12–3:22), “ఆ దీపస్తంభముల మధ్యను మనుష్యకుమారునిపోలిన ఒకని” యోహాను చూచాడు (1:13), అది యేసుక్రీస్తును సూచించునది.[8] నిస్సందేహముగా, యిది కూడ యేసుక్రీస్తును సూచించునదే (యోహాను 5:27 చూడు).[9]

మొదటి దర్శనములో, యేసు బంగారు దీపస్తంభముల మధ్య సంచరించినట్టు కన్పించారు (1:13; 2:1); ఈ దర్శనంలో ఆయన మేఘముల మీద కూర్చున్నారు - అది దేవుని యొక్క విశేషాధికారము (కీర్తన 104:3; యెషయా 19:1). ఒకటవ అధ్యాయంలో యువరాజు యొక్క అంగీని బంగారు దట్టీని కట్టుకొనియున్నారు (1:13); ఇక్కడ ఆయన తలపైన బంగారు కిరీటము ధరించియున్నారు.

ఆది భాషలో, "బంగారు కిరీటము" అనేది అసాధారణం, ఎందుకంటె "కిరీటము" అని తర్జుమా చేయబడిన పదం *stephanos*, విజయ మకుటము. సాధారణంగా, *stephanos* అనేది సజీవమైన కొమ్మతో చేయబడేదే గాని, ప్రశస్తమైన లోహముతో కాదు. ఈ దృశ్యంలో "విజయము, రాజరికము అనే భావాలు ఒకటిగా చేర్చబడ్డాయి."[10]

ఏదియెలాగున్నా, బహు ప్రాముఖ్యమైన తారతమ్యమేమంటే, మనుష్య కుమారుని గూర్చిన తొలి దర్శనంలో ఆయన ఖడ్గముగలవారైయున్నారు (1:16); యిక్కడ, ఆయన వద్ద కొడవలి ఉంది. కొడవలి కోతకోయు సాధనం చేతిలో చిన్న పిడి దానితో అర్ధ వృత్తపు యినుప పనిముట్టు.



కొడవలి

యోహాను దినాల్లో అది పంటను, గడ్డిని కోయడానికి వినియోగించేవారు, నేడును అదే పనికి వినియోగింపబడుతుంది.[11] అలాగే, మనుష్య కుమారుడు పంట కోతకొరకు కొడవలి పట్టుకొని సిద్ధంగా ఉన్నారు. మొదటిసారి ప్రభువైన యేసు వచ్చినప్పుడు, ఆయన మన రక్షకుడుగా వచ్చారు; ఆయన మన పాపములకొరకు మరణించ వచ్చారు. ఆయన రెండవసారి వచ్చునప్పుడు, ఆయన మన న్యాయాధిపతియైయుంటారు.

ప్రభువైన యేసు కూర్చుండి వేచియున్నట్టు దర్శనంలో ఎందుకు చిత్రింపబడ్డారు? ఒక హేతువు ఏమైయుండవచ్చునంటే, "[తీర్పు సమయం] తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" (మార్కు 13:32).

దర్శనములో, క్రీస్తు దీర్ఘకాలం వేచియుండనవసరం లేదు. "అప్పుడు మరియొక దూత[12] దేవాలయములోనుండి [దేవుని సన్నిధిలోనుండి] వెడలివచ్చి - భూమి పైరు పండియున్నది, కోతకాలము వచ్చినది,[13] నీ కొడవలిపెట్టి కోయుమని గొప్ప స్వరముతో ఆ మేఘము మీద ఆసీనుడైయున్నవానితో చెప్పెను" (15 వ.).

ఆది భాషలో, "is ripe" ("పండియున్నది") అనేది "ఇప్పుడే ఎండియున్నది" అని అక్షరార్థం. ఈ సింబాలిజంలో ధాన్యపు కోత యొక్క దర్శనం భాగమైయున్నట్టు మనకు తెలుపుతుంది. ధాన్యపు చివరలు కోత కోయక ముందు పూర్తిగా ఎండినవైయుండాలి. బంగారు వన్నెలోని గోధుమలు వీచే గాలికి విరామం లేక కదులుతున్న దృశ్యాన్ని నీ మనస్సులో చూడు.

కోత యజమాని పంటకొరకు ఆతురతతో వేచియుండగా, కాలం ఆగిపోయినట్టు అనిపిస్తుంది. ఏదియెలాగున్నా, చివరికి కోత సమయం వచ్చింది (యాకోబు 5:7). అలాగే, పరిస్థితులతో భయంకరంగా కొట్టబడుతున్న దేవుని బిడ్డకు, ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యం చేసినట్టు అనిపించవచ్చు (2 పేతురు 3:9), అయినా ఏ

భయము లేదు: కోత కోయు కాలం వస్తుంది! అది నేడే రావచ్చు; అది రేపు రావచ్చు; యిప్పటినుండి సంవత్సరాల తరువాతనే రావచ్చు – అయితే అది వస్తుంది!

సమయం వచ్చింది అని తండ్రి అన్నప్పుడు, కుమారుడు వెనుకాడడు: “మేఘము మీద ఆసీనుడైయున్నవాడు తన కొడవలి భూమిమీద వేయగా” (16ఎ వ.).[14] అక్షరార్థంగా కొడవలిని భూమిపై “వేశాడు.”[15] కొడవలి వేగంతో కోయుచు నా కన్నులకు అస్పష్టతను కలిగించిన దృశ్యాన్ని నా మనస్సులో ఆలోచించాను. అది భూమియందంతట తిరుగుతు భూ బంధకంలో ఉన్న ధాన్యమును విడిపించింది.

“భూమి పైరు కోయబడెను” (16బి వ.) బాప్తిస్మమిచ్చు యోహానుచేతను, ప్రభువైన యేసుచేతను చిత్రింపబడినట్టు, గోధుమలు “కొట్టులో కూర్చబడును” (మత్తయి 3:12; మత్తయి 13:30; లూకా 3:17లను చూడు). ఇదంతా ప్రభువు తన ప్రజలను తన యొద్దకు చేర్చుకొనుట అనే రూపచిత్రంగా మనకు గుర్తు చేస్తుంది.

> ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము (1 థెస్సలొనీకయులకు 4:16, 17).[16]

ఆ దినము ఎంత మహిమాయుక్తమైనదైయుంటుంది? ఇది కోత కోయడంలో సంతోషదాయకమైన భాగం. “ఈ సంగతులనుగూర్చి సాక్ష్యమిచ్చువాడు – అవును, త్వరగా వచ్చుచున్నానని చెప్పుచున్నాడు. ఆమేన్; ప్రభువైన యేసూ, రమ్ము” (22:20)!

## పంట కోత - మరియు హృదయ వేదన (14:17-20)

పంట కోత సమయానికి దుఃఖకరమైన భాగం కూడ ఉంటుంది. దర్శనము రెండవదానిని అడ్రస్ చేస్తుంది. “ఇంకొక దూత పరలోకమునందున్న ఆలయములోనుండి వెడలివచ్చెను; ఇతనియొద్దను వాడిగల కొడవలియుండెను” (17 వ.). ఇది ద్రాక్షల కోతగా ఈ భాగము చిత్రింపబడినందున, ప్రామాణిక సైజులో ఉండే కొడవలి దూత యొక్క పరికరాన్ని మనం చూడకపోయి ఉండవచ్చు. అది కొమ్మలను నరుకు కొక్కి (కొడవలి). “ ‘కొడవలి’ అనే మాటను ‘కొమ్మలను నరుకు కొక్కి’ అనిగాని, లేక ‘కోత కోయు కొక్కి’ అనిగాని తర్జుమా చేయవచ్చు.”[17]

“మరియొక దూత బలిపీఠమునుండి వెడలివచ్చెను; ఇతడు అగ్నిమీద అధికారము[18] నొందినవాడు” (18ఎ వ.). 8వ అధ్యాయంలో మనం కలిసికొన్న దూత యితడే కావచ్చు, పరిశుద్ధుల ప్రార్థనలలో కలుపుటకు ధూపద్రవ్యం యివ్వబడినవాడు. ఆ దూత ధూపార్తిని తీసికొని, బలిపీఠము పైనున్న నిప్పులతో దానిని నింపి భూమిమీద పడవేయగా (8:3–5). “బలిపీఠము క్రిందనున్న” హతసాక్షుల కేకలకు ప్రతిస్పందనగా ఈ కార్యం జరిగినట్టు అనుకున్నాం. “వారు – నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, ‘యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు’ ఉందువని బిగ్గరగా

కేకలువేసిరి" (6:9, 10). ఈ సంఘటనలను మనం 14వ అధ్యాయం చివరిలో వారి కేకలకు దేవుని జవాబుగా చూడవలసియుండవచ్చు: "చిట్ట చివరికి, మీ విషయమై న్యాయ నిరూపణ చేసే సమయం వచ్చింది" అన్నట్టు దేవుడు అంటున్నాడు!

బలిపీఠంనుండి వెడలి వచ్చిన దూత – "వాడియైన కొడవలిగలవానిని గొప్ప స్వరముతో పిలిచి – భూమిమీద ఉన్న ద్రాక్షపండ్లు పరిపక్వమైనవి; వాడియైన నీ కొడవలి పెట్టి దాని గెలలు కోయుమని చెప్పెను" (18బి వ.). "పరిపక్వమైనవి" అంటే పండిపోయాయ్, "పాపము పరిపక్వమై మరణమును కనును" అని యాకోబు అదే గ్రీకు పదాన్ని వినియోగించాడు (యాకోబు 1:15; NIV).

పంటను కోయుమనే ఆజ్ఞ వచ్చినప్పుడు, మరల, అక్కడ వెనుకంజ వేయలేదు. "కాగా ఆ దూత తన కొడవలి భూమిమీద వేసి భూమిమీదనున్న ద్రాక్షపండ్లను కోసి" (19ఎ వ.). ఏదియెలాగున్నా, ఈసారి కోయబడింది. క్షేమకరమైన ఒక చోటికి కూర్చబడలేదు. "దేవుని కోపమను ద్రాక్షల పెద్ద తొట్టిలో వేసెను" (19బి వ.).

ద్రాక్షల తొట్టి అనేది పెద్ద తొట్టి అది ఒక పైపుచే క్రిందనున్న తొట్టితో కలుప బడుతుంది. అది బండలోనికి తొలవబడియుండవచ్చు లేక యిటుకలతో అది కట్ట బడవచ్చు. పైనున్న తొట్టిలో ద్రాక్షలు వేయబడతాయి. అది అసలైన "ద్రాక్షల తొట్టి." కొన్నిసార్లు ద్రాక్షలు బరువుచేత ఒత్తబడవచ్చు, కాని సాధారణంగా అవి కాళ్లతో త్రొక్కబడతాయి (యెషయా 63:3). ప్రతిఫలంగా వచ్చే రసము[19] క్రిందనున్న తొట్టిలోనికి కారుతుంది దాన్ని "పెద్ద తొట్టి" అని అంటారు (హగ్గయి 2:16).

ద్రాక్షల తొట్టిలో ద్రాక్ష పండ్లను త్రొక్కడాన్ని పాత నిబంధనలో దేవుని న్యాయ తీర్పుకు అలంకారంగా వాడేవారు (యెషయా 63:3; విలాపవాక్యములు 1:15; యోవేలు 3:13). హింసింపబడుతున్న క్రైస్తవులకు ఈ సింబాలిజం ప్రత్యేకమైన అర్థాన్ని యిస్తుంది: వారి హింస వారిని అణగద్రొక్కినందున, అలాగే వారిని అణగద్రొక్కినవారు సహా అణగద్రొక్కబడతారు. ''Battle Hymn of the Republic''లో పాత నిబంధన భాష యొక్క రుచిని Julia Ward Howe కనుగొన్నది:

> ప్రభువు రాక యొక్క మహిమను
>     నా కన్నులు చూచాయి;
> ఆయన ద్రాక్షల పంటను త్రొక్కుతున్నాడు
>     ఎక్కడ ఉగ్రతయను ద్రాక్షలు ఉంచబడ్డాయో;
> విధితో కూడిన మెరుపును ఆయన వదిలాడు
>     భయంకరంగా తిరిగే ఆయన ఖడ్గం యొక్క;
> ఆయన సత్యం ముందుకు పోతుంది.[20]

"ఆ ద్రాక్షల తొట్టి పట్టణమునకు వెలుపట త్రొక్కబడెను"[21] (20ఎ వ.). (పేజీ 95 చూడు.) 19వ అధ్యాయం ప్రకారం, ప్రభువైన యేసు తానే స్వయంగా, "సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును" (15 వ.). ఆయన అలాగున చేయగా, క్రింద తొట్టిలోనికి చేరునది ద్రాక్షల రసం కాదు, కాని దుష్టుల రక్తము![22]

దర్శనంలో, క్రిందనున్న పెద్ద తొట్టినిండి పొర్లి ప్రవహించి వ్యాపించి ఎదిగి ఎదిగి గొప్ప నదిగా తయారయ్యింది.[23] "నూరు కోసుల దూరము గుఱ్ఱముల కళ్లెముమట్టుకు ద్రాక్షల తొట్టినుండి రక్తము ప్రవహించెను" (20బి వ.). ఆ రక్తము నాలుగునుండి అయిదు అడుగుల లోతు ఉండి[24] అది రెండువందల చదరపు మైళ్లవరకు వ్యాపించింది!

అంత సైజులో ఉన్న రక్తపు మడుగు వద్ద అక్షరార్థంగా ఆలోచించేవారు తంటాలు పడతారు[25] ఒక సగటు నరుని దేహంలో రక్తం అయిదు క్వార్ట్స్[26] ఉంటుంది. అంటే కొంచెం తక్కువగా మూడువందల ఘనపు అంగుళాల రక్తముంటుంది.[27] ఉదాహరణ కొరకు, రెండువందల మైళ్ల పొడవు, ఒక మైలు వెడల్పు, మరియు నాలుగు అడుగుల లోతు అనుకుందాం. ఆ సైజులో ఉండే ఒక ఏరుకు 120 కంటె ఎక్కువ బిలియన్ల ప్రజలు కావలసి వస్తారు – అయితే, ప్రస్తుతానికి, లోకపు ప్రజల జనాభా అంతా చేర్చి "6 బిలియన్లు మాత్రమే." ఈ సందిగ్ధాన్ని అక్షరార్థంగా ఆలోచించేవారు తప్పించుకో చూస్తారు. ఎలాగంటే, నాలుగు లేక అయిదు అడుగుల ఎత్తువరకు రక్తం "మీద విసరు," అయితే లేఖనం చెప్పేది అది కాదని అంటారు. సింబాలిక్ భాషను అక్షరార్థంగా చేయడంలోనుండే వ్యర్థత మరోసారి కన్పిస్తుంది.

రక్తాన్ని కొలవడంలో సింబాలిజంకు అభ్యాసాన్ని యివ్వలేదు, కాని దేవుని కనికరమును అలక్ష్యం చేయడంలో ఉండే విపత్తు ఎంతటిదో అది యిక్కడ నొక్కి చెప్పబడింది. "రెండు వందల మైళ్లకు" బదులు, పదహారు వందల *stadia*[28] అని ఉంది. *Stadion* అనేది గ్రీకు పదం – రోమీయుల కొలతకు అది రమారమి 607 అడుగులకు[29] సమానమౌతుంది. అయితే కీలకమైన పద ప్రయోగం "వెయ్యిన్ని ఆరువందలు." పదహారు వందలు మానవ జాతి సంఖ్య ("నాలుగు")కు సమానమౌతుంది. నాలుగును నాలుగుచేత హెచ్చించితే, మళ్లీ సంపూర్ణతకు సంఖ్య ("పది")తో హెచ్చించితే. పరిచయపు పాఠంలో, మనం లెక్కించిందేమంటే "1600" "మానవ స్థాయి యొక్క మొత్తాన్ని సూచిస్తుందని."[30]

సాధారణంగా కాని దుఃఖంతో చెప్పాలంటే, "1600" అంటే, శిక్షింపబడవలసిన వారిలో ఏ ఒక్కడు శిక్షను తప్పించుకొనజాలడు! Robert Mounce యిలా రాశాడు, "దేవుని తీర్పు ప్రతి చోటనున్న మనుష్యులందరికి ... దేవుని కాపుదల యొక్క ఎల్ల (హద్దు) దాటి తమ్మును తాము కనుగొన్నవారందరికి విస్తరించుతోంది."[31] రక్తపు నది యొక్క రూపానికి సంబంధించి Martin Franzmann ఈ ప్రతిపాదనను చేశాడు:

> మారుమనస్సు పొందని కఠిన హృదయములపై కూడబెట్టబడిన దేవుని ఉగ్రత యొక్క పరిమాణమే ఆ ఏటి కొలత ... (రోమా 2:5) మరియు ఆ మృగముచే లోకవ్యాప్తంగా నడిపింపబడిన తిరుగుబాటులో చేరినవారి దోషము యొక్క నమ్ముటకు సాధ్యం కాని కొలత కూడ అది అయ్యింది.[32]

ఈ ఘోరమైన దృశ్యాన్ని వివరంగా నా విద్యార్థులకు వర్ణించాలని నేను తలంచాను: వంద చదరపు మైళ్లు ఘనీభవించిన రక్తం, వాసన, భయానకమైన దృశ్యం. ఏదియెలాగున్నా, రెండువందల మైళ్ల పొడవు నాలుగు అడుగుల లోతు ఉన్న రక్తపు నది అని ప్రస్తావించితేనే చాలునన్నట్టు నేను కనుగొన్నాను: ప్రతి శ్రోత యొక్క ముఖం మీదికి భీతిల్లిన చూపు వచ్చింది.

పాపాన్ని దేవుడు తీవ్రంగా ఆలోచిస్తాడు అని మన మనస్సుల్లో నాటించడమే ఈ భయానక దృశ్యం యొక్క ఉద్దేశమైయుంది. నిర్గమకాండాన్ని Richard Rogers[33] ఉపదేశించినప్పుడు "–నేను అతని మాట విని ఇశ్రాయేలీయులను పోనిచ్చుటకు యెహోవా ఎవడు … ?" (నిర్గమకాండము 5:2) అనే ఫరో ప్రశ్న వైపుకు దృష్టిని మళ్లించుతాడు. తరువాత, ఐగుప్తులోని తొలి చూలుల సంహారం, ఫరో సైన్యం ఎర్ర సముద్రంలో ముంచివేయబడడాన్ని రిచర్డ్ వివరిస్తాడు. అటు తరువాత అతడే స్వయంగా ఫరో యొద్దకు నడుచుకొంటూ వెళ్లి "మళ్లీ, (మరల) ఆ ప్రశ్న అడుగు!" అని అన్నట్టు తాను ఊహిస్తాడు.[34] నేడు లోకము, "అతని మాటకు లోబడడానికి యెహోవా ఎవడు?" అని తిరస్కారంతో అడుగుతుంది. దేవుని ఉగ్రత అను ద్రాక్షల తొట్టి యొక్క రక్తపాతమంతటిని (ప్రజా సంహారాన్ని) ప్రతి వ్యక్తి దీర్ఘంగా అవలోకించి (చూచి) – మరల ఆ ప్రశ్నను అడుగు!

## ముగింపు

14వ అధ్యాయంలో యితర దర్శనములవలె, పంట కోత దృశ్యానికి రెండు ప్రాథమిక ఉద్దేశాలున్నాయి. మొదటిది, హింసింపబడుతున్న క్రైస్తవులను ఆదరించడానికి ఉద్దేశింపబడింది. "ఈ దృశ్యం మీద తెర దించి వేయబడినప్పుడు, సొగసైన బహిరంగ ఉత్సవాన్ని చూస్తున్నవారి హృదయాలు ఆనందభరితమైయుంటాయి."[35] తమ విశ్వాసాన్ని విడిచిపెట్టాలని శోధింపబడుతున్న క్రైస్తవులకు ఆధారాన్ని యివ్వడానికి పంట కోత యొక్క రెండవ దర్శనం యివ్వబడింది. James Moffatt యిలా రాశాడు,

> అపొకలిప్సేయందు వివరించబడిన ఆలాటి స్థిరమైన ఉద్దేశాలను ఎక్కువగా ప్రచారం చేయబట్టే క్రైస్తవులు తమ విశ్వాస విషయంలో నమ్మకస్థులుగా ఉన్నారు. వారి కంటిలో కన్నీటి బిందువు లేకుండ, వారి చేతిలో ఖడ్గం లేకుండ, కడపటికి సామ్రాజ్యం ఎదుట తాము చెప్పుకొన్నవాటికి గుర్తింపును అమలు జరపడంచేత లోకం యొక్క ముఖాన్నే వారు మార్చగలిగారు.[36]

ఇప్పుడు చదివిన లేఖన భాగానికి సంగ్రహం కావాలని నీవు కోరినట్టయితే, గలతీయులకు 6:7, 8లోని మాటలకంటె శ్రేష్ఠమైనవాటిని నీవు కనుగొనలేవు:

> మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును, **ఆత్మ**నుబట్టి విత్తువాడు **ఆత్మ**నుండి నిత్యజీవమను పంట కోయును.

దిన దినము మన శీలములు పరిపక్వమౌతుంటాయి – ఆదరణకుగాని లేదా చెడుగుకు గాని, అంగీకారానికి గాని లేదా తిరస్కరించడానికి గాని, నిత్య జీవానికి గాని లేక నిత్య వాతావరణానికి గాని, ప్రభువు తిరిగి వచ్చునప్పుడు, క్షేమకరమైన ఆయన కొట్టులోనికి చేర్చబడతావా, లేక దేవుని ఉగ్రతయను మద్యపు తొట్టిలో త్రొక్కబడతావా?[37]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి మార్చైన పేర్లలో "తీర్పు యొక్క నిశ్చయత," "అంతము యొక్క నెరవేర్పు." పాట "There's a Great Day Coming" పాఠం యొక్క ఉద్దేశంతో సరిపోతుంది; ఆ పాట పేరునే పాఠానికి పెట్టవచ్చు.

సూచనలు

[1]పాత నిబంధనలో తీర్పును గూర్చి మాట్లాడడానికి తరచుగా పంట కోత అనే రూప చిత్రం ఉపయోగించబడింది (యెషయా 63:1–6; యిర్మీయా 51:33; విలాపవాక్యములు 1:15; హోషేయ 6:11). ప్రత్యేకించి యోవేలు 3:13 చూడు. అది ప్రకటన 14:14–20 లాంటి భాష కలిగియుంది. [2]సువార్త ప్రకటనను ప్రోత్సహించే సందర్భంలో కూడ ప్రభువైన యేసు పంట కోత అనే రూప చిత్రాన్ని వినియోగించారు (మత్తయి 9:37, 38; లూకా 10:2; యోహాను 4:35–38). [3]పంట కోత అనే చర్చనీయాంశాన్ని బాప్తిస్మమిచ్చు యోహాను ఉపయోగించాడు: మత్తయి 3:12. [4]ఈ ప్రతిపాదన Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 72. [5]M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 251. 14నుండి 16 వచనాలవరకును, 17నుండి 20 వచనాలవరకును మధ్య పోలికలు చూపడానికి చార్టు వేయవచ్చు. వాస్తవానికి అవి రెండు ఒకే పంట కోతను సూచిస్తున్నట్టు రుజువు చేయవచ్చు. [6]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (New York: Harper & Row, 1966), 191. [7]KJVలో "the Son of Man" అని ఉంది, చేతి ప్రతుల రుజువు "the" కంటె "a"ని ఎక్కువగా యిష్టపడుతుంది. [8]ప్రకటన, పుస్తకం 1లో కన్పించే "మనుష్య కుమారుని పోలిన ఒకడు" 1:13లో చూడు. [9]NASB తర్జుమాదారులు **1**4:14–16 రెఫరెన్సులు యేసుకు సంబంధించిందిగా తలంచారు. ఎందుకంటె వారు "H" పెద్దక్షరంగా చేశారు – "His," "Him," and "He" దేవుని సూచించడానికి NASB ఉపయోగించిన రీతి యిది. ఇది యేసు అని అర్థం చెప్పడానికి రెండు ఆక్షేపణలు తెలియజేయబడ్డాయి: ఎప్పుడు కోత కోయాలో దూత ఆయనకు చెప్పుతుందనే వాస్తవం. మరియు "వేరొక దూత" అనే ప్రయోగం. తరువాత footnoteలో ఈ విషయం చర్చించబడుతుంది. [10]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 279, n. 37.

[11]కొడవలిపైన సుత్తి వేసిన కమ్యూనిష్టు సింబల్ అనేకులు చూచియుంటారు. కొడవలి, వ్యవసాయాన్ని; సుత్తి, పరిశ్రమను సూచిస్తాయి. [12]6వ వచనంలోని "వేరొక దూత" అనేదానిలో ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఏమీ లేదు. "మధ్యాకాశపు ప్రసంగ వేదిక" అనే పాఠములోని నోట్సు చూడు. "మనుష్యకుమారుని పోలిన ఒకడు" ("a son of God") అనేది కూడ దూత అని నిరూపించలేదు. పాఠంలో చెప్పబడినట్టే, "Son of Man" అనేది యేసుకు రెఫరెన్సే. యేసు దేవుని కుమారుడని యెహోవా సాక్షులు అంగీకరిస్తారు, ఈ లేఖన భాగం తీసికొని యేసు దేవదూతయని చెప్ప ప్రయత్నిస్తారు, అంటే సృజింపబడిన జీవియని. 15వ వచనంలోని "వేరొక దూత" అంటే యింకో వర్తమానికుని దేవుడు సేవలోనికి పిలిచాడు. [13]"గడియ" అనే పదాన్ని అపొస్తలుడైన యోహాను ఎక్కువగా వినియోగించాడు, అది నియమితమైన సమయాన్ని గాక, తగిన సమయాన్ని గూర్చి సూచిస్తుంది. "దేవుడు నియమించిన తేదీకొరకు చూడడు, కాని నెరవేర్చబడిన ఉద్దేశం కొరకు వేచియుంటాడు" అని ఒక రచయిత అన్నాడు. (Quoted in Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* [Springfield, Mo.: Gospel Publishing House, 1941], 135.) [14]యేసు ధాన్యం కోయమన్న సంగతి మరచిపోకూడదు. సింబాలిజానికి ఏ ప్రాముఖ్యతయైనా ఉన్నట్టయితే, యేసు యొక్క ప్రాథమిక అక్కర ఆయన జనులే. అటు మంచి యిటు చెడ్డలను "సమకూర్చడంలో" ప్రభువైన యేసును, దూతలును పని కలిగియుంటారు – చిట్ట చివరి "బహుమానాలు" (మత్తయి 13:41, 49; 16:27; 25:31; మార్కు 8:38; లూకా 9:26;

2 థెస్సలొనీకయులకు 1:7, 8). [15]NASB marginal note says "[Literally], *cast.*" [16]"Rapture" అని వారు పిలిచేదానిలో వెయ్యేండ్ల పరిపాలనావాదులు ఈ లేఖనాన్ని వినియోగిస్తారు. భూమిమీద ఊహించబడిన వెయ్యేండ్ల పరిపాలనకు ముందు క్రీస్తును కలిసికొనడానికి లేపబడిన క్రైస్తవులు భూమిపైన ఎగురుతూ ఏడు సంవత్సరాలు గడుపుతారట. నీతిమంతుల దృష్టినుండి అది మృతుల జనరల్ పునరుత్థానాన్ని సూచిస్తుంది (యోహాను 5:28, 29). "మొదట" అనే మాటకు, "దుష్టులైన మృతులు లేవక ముందు" అని దాని అర్థం కాదు. కాని, సందర్భంలో, "మొదట" అంటే, సజీవులుగా నిలిచియున్న క్రైస్తవులు ప్రభువును కలిసికొనడానికి ఆరోహణం కాక ముందు మృతులైన క్రైస్తవులు మొదటి ఆరోహణులౌతారు. మృతులు లేపబడిన మీదట, నమ్మకస్థులైయున్న సజీవులు వారితో ప్రభువును కలిసికొనడానికి వెళ్లతారు. [17]Tenney, 71. [18]దేవుని తీర్పుతో సంబంధించి ప్రకటనలో సహజంగా "అగ్ని" ఉపయోగించబడుతుంది. 8:5లో ఈ దూత అగ్నిని భూమిమీదికి పడవేశాడు. "అగ్నిమీద అధికారం" న్యాయాన్ని నిర్బంధించడానికి ప్రత్యేకమైన విధానంలో దేవుడు ఈ దూతను వాడుకున్నాడని అర్థం. [19]"Pressను 'ద్రాక్షల తొట్టి' press అని అనడం గమనార్హం. ఆ గానుగలోనుండి నేరుగా వచ్చే 'ద్రాక్షా రసం.' నేరుగా గానుగలోనుండి వచ్చేది మత్తు కలిగించేది కాదు. గనుక 'ద్రాక్షారసమనేది' ఎల్లవేళ్లలా మత్తు కలిగించునదని అర్థం కాదు," (Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series [Lubbock, Tex.: International Biblical Resources, 1976], 222). [20]Julia Ward Howe, "Battle Hymn of the Republic," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).

[21]ఈ భాగంలోని "the city" గుర్తించడానికి కామెంటేటర్స్ (వ్యాఖ్యానకర్తలు) తంటాలుపడ్డారు. చిత్రాన్ని పూరించడానికి ప్రాముఖ్యం కాని వివరం యివ్వబడియుండవచ్చు; ద్రాక్షల తొట్లు సాధారణంగా పట్టణపు గవునులకు వెలుపల ఏర్పరచబడతాయి. "The city" అనేదానికి ఏదైన ప్రాముఖ్యత ఉన్నట్టయితే, ఆ పదం "the holy city, Jerusalem" (యెరూషలేమను ఆ పరిశుద్ధ పట్టణం) 21, 22 అధ్యాయాలలో వర్ణింపబడింది (పరలోకానికి సింబాలిక్ రెఫరెన్సు). 22:15 చూడు, దుష్టులు "వెలుపట" (ఆ పరమ నివాసానికి) ఉంచబడ్డారు (21:27ను కూడ చూడు). 14:20 యొక్క "the city" "మహా బబులోనును" సూచించింది గనుక అది ఎవరిని పాడుచేసిందో వారిని ఆ బబులోను తప్పించలేకయుందనే భావంతో. [22]ఎక్కువ ద్రాక్షలు ఎరుపు లేక ఊదా రంగులో ఉండడంవలన, వాటి రసము మనకు రక్తాన్ని గుర్తుచేస్తాయి. ఆయన చిందింపబోయే రక్తానికి సింబల్‌గా ప్రభువైన యేసు "ద్రాక్షారసాన్ని" ఉపయోగించారు (మత్తయి 26:29). [23]"అర్మొగెద్దోను యుద్ధము" అనేదాని ఫలితంగా వచ్చిందని అనేకమంది రచయితలు దీన్ని చూస్తారు కాని ఈ రూప చిత్రం పంట కోతనుండి యుద్ధానికి మారే సూచన ఏదీ లేదు. గుర్రాల ప్రస్తావన మిలిటరి ప్రాముఖ్యతకు చెందింది కాదు. రక్తము యొక్క లోతును నొక్కి పలకడానికి దీన్ని ఉపయోగించాం దృశ్యాలు పాఠకులకు ఎరుకైనవే. [24]కళ్లెము గుర్రాల నోళ్లకు పెట్టేవి; గుర్రాల తలలు నేలకు కొన్ని అడుగుల ఎత్తులో ఉంటాయి. [25]అక్షరార్థం చేసేవారు (వెయ్యేండ్ల పరిపాలనావాదులు) 1600 *stadia* పాలస్తీనా అంత పొడవున ఉంటుందంటారు, కాని దర్శనంలో కన్పించే మిగిలిన కొలతల వద్ద వారు తంటాలు పడతారు. [26]ఈ కొల పరిమాణం U.S. quarts మీద ఆధారపడింది. [27]A liquid U.S. quart is 57.75 ఘన అంగుళాలు. [28]NIVలో "stadia" అని ఉంది. "రెండువందల మైళ్లు" అని NASBలో ఉన్నది గ్రీకు మాటలను శ్రోతలకు నేడు అర్థమయ్యే మాటలలో పెట్టడమైయుంది. అయితే పరిశుద్ధాత్మ ఉపయోగించిన సింబాలిజంను అది పాడుచేస్తుంది. KJVలో "వెయ్యిన్ని ఆరువందల ఫర్లాంగులు" అని ఉంది. (ఇంగ్లీషు "ఫర్లాంగు" అంటే 660 అడుగులు గనుక ఆ కొల పరిమాణం *stadion* వంటిది.) *Stadion*కు బహు వచనం *Stadia*. [29]1600 *stadia* రమారమి 184 మైళ్లు. [30]సింబాలిక్ సిగ్నిఫికెన్స్ కొరకు "నాలుగు," "పది," మరియు "1600." ప్రకటన పుస్తకం 1లో కన్పించే "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో చూడు.

[31]Mounce, 283. [32]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 104. [33]Richard Rogers is a gospel preacher, teacher, and educator. [34]ఈ ఉదాహరణ John Risse చేత ఉపయోగించబడింది, "Evil Beasts and the Victorious Lamb," Sermon preached at the Southern Hills church of Christ, Abilene, Texas, 5 May 1991. [35]ఈ ప్రతిపాదన Ray Summers నుండి సేకరించబడింది, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 183. [36]James Moffatt, *Expositor's Greek New Testament,* vol. 5 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co.), 313. [37]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంలా ఉపయోగించినట్టయితే, వారి ఆత్మల అవసరతలను వెంటనే తీర్చుకొనడానికి ప్రోత్సహించు. వారి పేర్లు జీవగ్రంథములో

ఉండేలా నిశ్చయం చేసికోమని నీ శ్రోతలకు చెప్పు. వారు బాప్తిస్మం పొందనట్లయితే, అపొస్తలుల కార్యములు 2ని జ్ఞాపకం చేయి. అక్కడ నమ్మినవారు బాప్తిస్మం పొంది ప్రభువుచే వారు ఆయన సంఘానికి చేర్చబడ్డారు (38, 41, 47 వచనాలు). సంఘము రక్షింపబడిన జనులైనందున, ఆ సంఖ్యతో చేర్చబడినప్పుడు, రక్షింపబడిన జాబితాతో చేర్చబడింది. నీ శ్రోతల్లో కొందరు బాప్తిస్మం పొందినా నమ్మకంగా లేనివారైతే, జీవగ్రంథంలోనుండి పేరు తుడిచివేయబడే పరిస్థితి ఉందని జ్ఞాపకం చేయి (నిర్గమకాండము 32:32; ప్రకటన 3:5), వారు పునరుద్ధరించబడేలా ప్రోత్సహించు (అపొస్తలుల కార్యములు 8:22, 23; యాకోబు 5:16).


---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. రాబోవు తీర్పును చిత్రించడానికి పంట కోత అనే రూపచిత్రం ఎందుకు తగినదైయుంది?
2. ప్రకటన 14:14–20లో, ఎన్ని చివరి “పంట కోతలున్నాయి”?
3. వచనం 14లో చిత్రింపబడిన “మనుష్యకుమారుడెవరు”?
4. ఆయన కూర్చుండిన మేఘం యొక్క ప్రాధాన్యత ఏమి? ... ఆయన ధరించిన కిరీటము? ఆయన చేతపట్టుకున్న పరికరము?
5. పంట కోతలో మొదటిది ధాన్యపు కోత అని ఈ పాఠం ఎందుకు అంటుంది?
6. ధాన్యము/గోధుమ పంట కోత ఏ గుంపుకు సంబంధించిన జనులు?
7. బైబిలు వ్రాయబడిన కాలంలోని ద్రాక్షల తొట్టిని వర్ణించు.
8. 19వ అధ్యాయం ప్రకారం, దేవుని ఉగ్రతయను మద్యపు పాత్రను త్రొక్కేదెవరు?
9. ద్రాక్షలు త్రొక్కినప్పుడు, ద్రాక్షల తొట్టినుండి ఏమి ప్రవహించింది? 20వ వచనంలోని వర్ణన అక్షరార్థంగా తీసికోవచ్చా? ఎందుకని?
10. 1600 *stadia* పొడవు గల రక్తపు మడుగు యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి?
11. “పాపం విషయంలో దేవుడు తీవ్రంగా” ఉంటాడని ఈ సింబాలిజం ఎలా స్థాపించుతోంది?
12. స్వ పరీక్ష కొరకు: ప్రభువు రాకడకు నీవు ఆయత్తమేనా?



మనుష్యకుమారుని పోలిన ఒకడు మేఘం మీద ఆసీనుడైయున్నాడు (14:14)



ద్రాక్షల తొట్టి (14:20)